# వ్యాపారాలకు అడ్డా..



స్టేడియం ఎదుట ఏర్పాటు చేసిన దుకాణాలు

- ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వద్ద ఇదీ తీరు..
- కొత్తగా రోజుకొకటి ఏర్పాటు
- పట్టించుకోకపోతే కష్టమే

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఉదయం, సాయంత్రం వేళ వ్యాపారాలకు అడ్డాగా మారుతోంది. గతంలో తాత్కాలికంగా బండ్లు, చిన్న దుకాణాలే ఉండేవి. అయితే ప్రస్తుతం శాశ్వత నిర్మాణాలు వెలిశాయి. ఆటలాడుకునే వారికి పౌష్టికాహారం అందించే దిశగా ఇవి తొలుత ప్రారంభయ్యాయి. ప్రస్తుతం సెల్‌ఫోన్ పరికరాలు, కూరగాయల దుకాణాలు, టిఫిన్ అంగళ్లు అంటూ రోజుకో షాపు పుట్టుకొస్తోంది. స్టేడియం అధికారులు మాత్రం తమ పరిధిలో లేదని చేతులు దులుపుకొంటున్నారు. నగరపాలక సంస్థ అధికారులూ పట్టించుకోవడంలేదు. పొదలకూరు రోడ్డులో ఆక్రమణలను తొలగిస్తుంటే మెయిన్ రోడ్డులో స్టేడియం ముందు ఇవి కొత్తగా పుట్టుకొస్తున్నాయి. అధికారులు ఇలాగే పట్టించుకోకుండా వదిలేస్తే స్టేడియం ముఖ ద్వారం సైతం మూసుకుపోయే ప్రమాదం ఉందని పలువురు పేర్కొంటున్నారు.

# న్యూట్రిషన్ ఫుడ్ కిట్ల పంపిణీ



నెల్లూరు(బృందావనం): వనంతోపు సెంటర్‌లోని అబైడింగ్ హోప్ ట్రస్ట్ కార్యాలయంలో 300 మంది బాలబాలికలకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. అబైడింగ్ హోప్ ట్రస్ట్, పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీజీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఉషాకిరణ్ హాజరయ్యారు. అనంతరం అన్నదానం చేశారు. ట్రస్ట్ డైరెక్టర్ టైటస్ నిర్మల్‌కుమార్, రాజు, ప్రత్యూష, జయప్రకాష్, డేవిడ్ లివింగ్‌స్టన్, క్రాంతి, రూత్‌బెనోమీ, సిస్టర్ రమా, మరియమ్మ, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూకు ఘన నివాళి



నెల్లూరు(వీఆర్సీసెంటర్): మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నగరంలోని నిరాశ్రయుల ఆశ్రమంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానాన్ని నిర్వహించారు. సంజయ్, అల్లావుద్దీన్, మల్లికార్జునరెడ్డి, ఇర్ఫాన్, రెహ్మాన్, ధనుంజయ, ఫజల్, నజీర్‌బాషా, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించండి



నెల్లూరు(బారకాసు): ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని ఎంహెచ్‌ఓ చైతన్య ఆదేశించారు. 25వ డివిజన్లోని బుజబుజనెల్లూరులో పారిశుధ్య పనులను మంగళవారం పరిశీలించారు. ఎక్స్‌టెన్షన్ ఏరియాలోని ఖాళీ స్థలాల్లోచెత్తను వేస్తూ అపరిశుభ్రంగా ఉంచడాన్ని ఆయన గమనించారు. వీటిని తొలగించాలని సూచించారు. నగర పరిసర ప్రాంతాల్లో పట్టిన కోతులను ఇక్కడ వదలకుండా చర్యలు చేపడతామని చెప్పారు.

# ట్యాక్స్ రివిజన్ సర్వేకు అధిక ప్రాధాన్యం


మాట్లాడుతున్న నందన్

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థ పరిధిలో ట్యాక్స్ రివిజన్ సర్వేకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కమిషనర్ నందన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ సెక్షన్‌తో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజూ ఉదయం ఆరు నుంచి రీ సర్వేను ప్రారంభించి, కనీసం 50 గృహాలకు సంబంధించిన అసెస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేయాలని చెప్పారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, రెవెన్యూ అధికారి శ్రీనివాసులు, సెక్రటరీ శ్రీలక్ష్మి, సూపరింటెండెంట్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

➡ సూర్యఘర్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ నందన్ పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యుత్ శాఖ, నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కిలోవాట్ విద్యుదుత్పత్తి చేసే సోలార్ ప్యానల్ ఏర్పాటుకు రూ.లక్ష అవుతుందని, ఇందులో 30 శాతం సబ్సిడీ లభిస్తుందని వివరించారు. నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలో సోలార్ విద్యుత్ ప్రదర్శనను త్వరలో ఏర్పాటు చేసి ప్రజలు, ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నామని వెల్లడించారు. ఎస్పీడీసీఎల్ జిల్లా సర్కిల్ ఎస్ విజయన్, ఈఈ శ్రీధర్, ఇంజినీరింగ్ ఎస్‌ఈ రామ్మోహన్‌రావు, ఈఈలు శేషగిరిరావు, రహంతుజానీ, డీఈ హిదాయతుల్లా, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

➡ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ నందన్ పేర్కొన్నారు. యోగాంధ్రకు సంబంధించిన కరపత్రాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆవిష్కరించారు. నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ మాధురి, యోగా మాస్టర్లు రవీంద్ర, వెంకటసుబ్బయ్య, పద్మావతి, కావ్య, రేవతి పాల్గొన్నారు.

➡ నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్ల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కమిషనర్ నందన్ ఆదేశించారు. 38వ డివిజన్లోని టెక్కేమిట్ట ప్రాంతంలో ఆయన పర్యటించారు. కాలువల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. అనంతరం ఏసీ మార్కెట్ సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. ఏసీ బస్‌షెల్టర్‌ను పరిశీలించి దాని నిర్వహణ తీరును ఆరాతీశారు. మాజీ మేయర్ భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిపై దాడి

నెల్లూరు(క్రైమ్): వ్యక్తిపై ముగ్గురు దాడికి పాల్పడ్డారు. పోలీసుల సమాచారం మేరకు.. కోటమిట్టకు చెందిన షిప్ మెకానిక్ ఇంతియాజ్ తన బాబాయి నిస్సార్ ఇంటికి బైక్‌పై ఆదివారం బయల్దేరారు. చిన్నా సైకిల్ షాపు వద్దకొచ్చేసరికి బైక్ అదుపు తప్పి పార్క్ చేసిన బైక్‌పై పడ్డారు. దీంతో కళ్లు కనిపించలేదా అంటూ అక్కడున్న మైజుల్లాఖాన్ నానా బూతులు తిట్టి ఇంతియాజ్‌పై దాడి చేశారు. ఎందుకు కొడుతున్నారని ప్రశ్నించగా, మైజుల్లాఖాన్ అల్లుడు, దుకాణంలో పనిచేస్తున్న మరో వ్యక్తి ఇనుప రాడ్‌తో దాడి చేశారు. గాయపడిన ఆయన జీజీహెచ్‌లో చికిత్స పొందారు. ఈ మేరకు చిన్నబజార్ పోలీసులకు బాధితుడు ఫిర్యాదు చేశారు. ఎస్సై అబ్దుల్ రజాక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నాలుగు నుంచి యోగా కార్యక్రమాలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని సంఘమిత్ర విద్యాలయంలో ఇన్నర్ ఇంజినీరింగ్ కార్యక్రమాన్ని ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ నాలుగు నుంచి పదో తేదీ వరకు నిర్వహించనున్నారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి యతిరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాచీన యోగాశాస్త్రాల మేరకు ఇన్నర్ ఇంజినీరింగ్ మనిషి సంపూర్ణ శ్రేయస్సుకు బాటలేసి ఆనందకరమైన జీవితానికి దోహదపడుతుందని చెప్పారు. ఆదివారం మినహా అన్ని రోజుల్లో కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని వివరించారు. మరిన్ని వివరాలకు 76618 08710, 81796 71988 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వెంకటేశ్వరపురం సెంటర్‌లో రోడ్డు వెడల్పు పనుల దృష్ట్యా విద్యుత్ స్తంభాలను మార్చనున్న నేపథ్యంలో పలు ప్రాంతాల్లో సరఫరా బుధవారం ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరపురం సెంటర్, పునరావాసకాలనీ, విజయ డెయిరీ, నల్లకాలువ, ఇస్లాంపేట, లక్ష్మీవీధి, అంబేడ్కర్‌కాలనీ, వాటర్ ట్యాంక్ తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని చెప్పారు.

## గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను కొనసాగించరూ..


డీఆర్వోకు వినతిపత్రమిస్తున్న నరేంద్ర

నెల్లూరు(అర్బన్): నగరంలోని వీఆర్ హైస్కూల్‌కు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌ను కొనసాగించాలని, వీఆర్ కళాశాలను పునఃప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరేంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు కలెక్టరేట్లో డీఆర్వో ఉదయభాస్కర్‌కు వినతిపత్రాన్ని మంగళవారం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. వెంకటగిరి రాజా సహకారంతో ఏర్పడిన వీఆర్ హైస్కూల్‌ను పునఃప్రారంభించనుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్తీక్ పాల్గొన్నారు.

## బైక్ ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలు


చికిత్స పొందుతున్న చిన్నయ్య

మనుబోలు: మోటార్‌బైక్ ఢీకొని వృద్ధుడికి తీవ్రగాయాలైన ఘటన మండల కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద మంగళవారం జరిగింది. స్థానిక అరుంధతివాడకు చెందిన చిన్నయ్య పనులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకు జాతీయ రహదారి దాటుతున్నాడు. నెల్లూరు నుంచి గూడూరు వైపు వస్తున్న బైక్ వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చిన్నయ్యను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో గూడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్లుప్తంగా

### స్థల దాత విగ్రహ ఏర్పాటుకు వినతి

నెల్లూరు(బృందావనం): నగరంలో పునఃప్రారంభంకానున్న వీఆర్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వెంకటగిరి రాజ కుటుంబానికి చెందిన స్థలదాత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఏ ట్రస్ట్ ఫర్ ఆల్ అధ్యక్షుడు ఆళహరి వెంకటేష్ కోరారు. ఈ మేరకు పాఠశాల పునర్నిర్మాణ పనుల పరిశీలన నిమిత్తం వచ్చిన మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె శరణికి వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు.

### జీవనోపాధి మెరుగునకు కృషి


పట్టణ సమాఖ్య సభ్యులతో సమావేశం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: మెప్మా ఆధ్వర్యంలో కార్యక్రమాలను చేపట్టి జీవనోపాధులు మెరుగునకు కృషి చేయాలని డీఆర్డీఏ ఐబీ అంకయ్య పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాళెం పట్టణ సమాఖ్య సభ్యులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణాలు పొందిన వారు ఏదో ఒక యూనిట్‌ను తప్పక ఏర్పాటు చేయాలని సూచించారు. తృప్తి క్యాంటిన్, అరకు కాఫీ తదితరాలను అభివృద్ధి చేయాలని కోరారు. సీఓ నర్మద తదితరులు పాల్గొన్నారు.

### రీ సర్వేను సద్వినియోగం చేసుకోండి


పరిశీలిస్తున్న అనూష

ఇందుకూరుపేట: ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ సర్వేను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ అనూష కోరారు. మండలంలోని గంగపట్నంలో చేపట్టిన రీ సర్వేను మంగళవారం పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. పొలాలకు సంబంధించి తప్పులుంటే సవరించుకోవాలని, దీనికి గానూ పత్రాలను అధికారులకు అందించాలని కోరారు. తహసీల్దార్ కృష్ణప్రసాద్, డీటీ శివకుమార్, మండల సర్వేయర్ హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం


క్విజ్ పోటీలు

కొడవలూరు: యోగా సాధనతో బహుళ ప్రయోజనాలున్నాయని విశ్రాంత ఉపాధ్యాయుడు కట్టా ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా యల్లాయపాళెంలోని గ్రంథాలయంలో యోగాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➡ కొడవలూరులోని గ్రంథాలయంలో విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను వచ్చే నెల ఆరున అందజేయనున్నామని లైబ్రేరియన్ రాజేశ్వరి తెలిపారు.

### మూగజీవాన్ని కాపాడిన స్థానికులు



సంగం: మురుగు కాలువలో పడిన మూగజీవాన్ని స్థానికులు బయటకు తీసి ప్రాణాలు కాపాడారు. ఈ ఘటన మండల కేంద్రమైన సంగంలో మంగళవారం చోటుచేసుకుంది. బస్టాండ్ సెంటర్ సమీపంలోని ఓ డ్రెయినేజీ కాలువలో ప్రమాదవశాత్తు ఓ గేదె పడిపోయింది. పెద్దగా అరుస్తుండడంతో స్థానికులు గుర్తించి జేసీబీ సాయంతో ఆ గేదెను బయటకు తీశారు. మురుగును తొలగించేందుకు తీసిన రాళ్లను అలాగే వదిలేయడంతో ఇలా గేదె పడిపోయిందని, అధికారులు స్పందించి కాలువపై మూతలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### కావలి డిపోకు రాష్ట్రస్థాయి అవార్డు

కావలి(జలదంకి): కావలి డిపోకు రాష్ట్రస్థాయి ఇంధన సామర్థ్య అవార్డు వరించింది. దీనిని కావలి డిపో గ్యారేజ్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణాధికారి మురళీబాబు కావలి డీఎం రాపూరు శ్రీనివాసులుకు మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా మురళీబాబు మాట్లాడుతూ 2024–25 సంవత్సరానికి గానూ కావలి డిపోకు నిర్దేశించిన ఇంధన పొదుపు లక్ష్యాన్ని సాధించి అవార్డును అందుకుందన్నారు. ఈ అవార్డు సాధనలో డిపో మేనేజర్, సూపర్‌వైజర్లు, డ్రైవర్లు, గ్యారేజ్ సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ ఖాజా మొహిద్దీన్, అసిస్టెంట్ మేనేజర్ కల్పన, ట్రాఫిక్, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేత



నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ స్టేడియంలో 800 మంది క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు. దాత హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు చింతల అమరేంద్రరెడ్డి, పొన్నం రవిచంద్ర, గోపీనాథ్, రాజా రమేష్, ఖలీల్ బేగ్, సుబ్బరాజు, రమేష్ విజయమోహన్‌నాయుడు, చంద్రమౌళి, జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకాణి కుటుంబానికి అండగా వైఎస్సార్‌సీపీ


మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి


పరామర్శిస్తున్న అరుణమ్మ, విజయకుమార్‌రెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబసభ్యులకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. డైకస్‌రోడ్డులోని కాకాణి నివాసంలో వారి కుటుంబసభ్యులను మంగళవారం కలిసిన అనంతరం ఆయన మాట్లాడారు. కాకాణిపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసు నిలవదని, కడిగిన ముత్యంలా బయటకొస్తారని చెప్పారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. పార్టీ విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షుడు ఆశ్రిత్‌రెడ్డి, 3, 4, 5, 11వ డివిజన్ల ఇన్‌చార్జిలు నారాయణరెడ్డి, సందానీ, సుబ్బారెడ్డి, మహేష్‌యాదవ్, నేతలు కృష్ణారెడ్డి, హరిబాబు, సింగంశెట్టి అశోక్, కొండయ్య, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు సిటీ: మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబీకులను వారి నివాసంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి పరామర్శించారు. ఆయన అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు.

# జర్నలిస్టులపై కక్షసాధింపు తగదు


జేసీకి వినతిపత్రమిస్తున్న నేతలు

నెలూరు రూరల్: కావలిలో జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులపై విచారణ జరిపి న్యాయం చేయాలని జర్నలిస్ట్ జేఏసీ నేతలు కోరారు. ఈ మేరకు జేసీ కార్తీక్‌కు కలెక్టరేట్లో వినతిపత్రాన్ని మంగళవారం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. జిల్లాలో జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలు పెరిగిపోతున్నాయని చెప్పారు. కావలిలో 2020లో అమృత్ పైలాన్ ధ్వంస కేసును తెరిచి, ఘటనతో సంబంధం లేని ఏడుగురు జర్నలిస్టులపై హత్యాయత్నం కేసులు నమోదు చేసి వారిలో నలుగుర్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారన్నారు. ఈ వ్యవస్థపై దాడులు, దౌర్జన్యాలు చేయడం బాధాకరమని చెప్పారు. జేఏసీ నేతలు జయరాజ్, మస్తాన్‌రెడ్డి, కృష్ణ, డేవిడ్, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యారేజ్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం



నెల్లూరు(బృందావనం): వివాహ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు న్యూ సమైక్య మ్యారేజ్ మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేయాలని అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసగిరి పట్టాభిరామయ్య కోరారు. అసోసియేషన్ జిల్లా స్థాయి ఆత్మీయ సమావేశాన్ని శోధన్‌నగర్‌లో జిల్లా అధ్యక్షుడు గున్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన సుమారు 250 మందికిపైగా మ్యారేజ్ మీడియేటర్లకు గుర్తింపు కార్డులను అందజేశారు. నిర్వాహకులు కొండూరు హరినారాయణరెడ్డి, నారాయణ, సరళ, సుబ్రహ్మణ్యం, గుంటూరు కృష్ణప్రియ, వెంకటాద్రి, మాకాని రమేష్, లక్ష్మీదేవి, ప్రియదర్శిని, హైమావతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న సీపీఎం సమైక్యత యాత్రలు




నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని చిల్డ్రన్స్ పార్కు, రామకోటయ్యనగర్, కొత్తూరు, సుందరయ్య కాలనీ, వనంతోపు, కొండాయపాళెం గేట్ సెంటర్లలో సీపీఎం సమైక్యత యాత్రలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఉగ్రవాద దాడులపై బీజేపీ ఎంపీలు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని చెప్పారు. నేతలు నాగేశ్వరరావు, మస్తాన్‌బీ, శ్రీనివాసులు, కొండా ప్రసాద్, కట్టా పెంచలనరసయ్య, నాగేశ్వరరెడ్డి, సుధాకర్, షాహినాబేగం, శ్రీనివాసులు, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన



నెల్లూరు(అర్బన్): చంద్రమౌళీనగర్‌లోని కుమార్ ప్రథమ చికిత్సాలయ ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కుమార్ ప్రథమ చికిత్స కేంద్రం, రాఫా క్లినికల్ ల్యాబొరెటరీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. పీఎంపీ సభ్యుడు విజయకుమార్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. డాక్టర్లు రాధిక, మహమ్మద్ రఫీ, ఝాన్సీరెడ్డి, అలేఖ్య, అబ్దుల్ హఫీజ్, పద్మజ వైద్యసేవలందించారు. నిర్వాహకులు దానం ప్రేమ్‌రాజ్, ధరణికుమార్, దేవసేన, పీహెచ్‌పీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య తదితరులు పాల్గొన్నారు.